క్లుప్తంగా

స్తంభం సరి చేసిన అధికారులు


పొక్లెయినర్‌తో సరి చేయిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

లక్ష్మణచాంద: మండలంలోని నర్సాపూర్ సమీపంలో సరస్వతి కాలువపై విద్యుత్ స్తంభం వంగి ప్రమాదకరంగా మారడంతో ఈనెల 25న సాక్షిలో పడిపోతేనే పట్టించుకుంటారా అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన విద్యుత్ అధికారులు మంగళవారం విద్యుత్ స్తంభంతోపాటు వేలాడుతున్న తీగలను సరిచేశారు.

దుప్పట్లు పంపిణీ

కడెం: మండల కేంద్రంలో పలువురు నిరాశ్రయులైన 20 మంది గిరిజనులకు కడెంకే చెందిన అంటోని ధన్‌రాజ్ దుప్పట్లను పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని తన వంతుగా పేదలకు సాయం అందించినట్లు పేర్కొన్నారు.

సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో..

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లెతోపాటు సుర్జాపూర్ పంచాయతీ పరిధిలోని బుడగజంగం గ్రామాల్లోని 35 మంది పేదలకు మంగళవారం భగవాన్ శ్రీసత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి జిల్లా అధ్యక్షుడు భీంసింగ్, సభ్యులు చిక్యాల రత్నాకర్‌రావు, పాల గంగాధర్, సత్తయ్య, రాజేశ్వర్ తదితరులున్నారు.

'చైర్మన్‌పై అవిశ్వాసం సరికాదు'

ఖానాపూర్: మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు జరిగితే ఆధారాలతో నిరూపించాలి కానీ.. చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టడం సరికాదని పట్టణంలోని శాంతీనగర్ కాలనీవాసులు అన్నారు. మంగళవారం పార్టీలకతీతంగా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవిశ్వాసంతో అభివృద్ధి కుంటుపడుతుందే తప్ప ఎటువంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. సమావేశంలో అంకార్ శ్రీనివాస్, గంగనర్సయ్య, లాండేరి రమేశ్, అంకం నాగరాజు, రమణ, నర్సయ్య, శేఖర్, శ్రీకాంత్, సిరిగారపు రాజు, మహేశ్, పింటూ, రాజేందర్ తదితరులున్నారు.

సొంతఖర్చులతో ముళ్లపొదలు తొలగింపు


పొదలను తొలగింపజేస్తున్న చిన్న దేవన్న

లోకేశ్వరం: మండలంలోని కన్కాపూర్ గ్రామానికి చెందిన గిర్మాయి చిన్నదేవన్న వాస్తాపూర్ నుంచి బహ్మేశ్వరాలయం వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లపొదలను మంగళవారం రూ.25వేలు వెచ్చించి పొక్లెయినర్ సాయంతో తొలగించారు. అధికారులు, నాయకులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో సొంత ఖర్చులతో ముళ్లపొదలను తొలగించినట్లు చిన్న దేవన్న పేర్కొన్నారు. అనంతరం వారిని పలువురు సన్మానించారు.

క్రీడలతో ఆరోగ్యం

నిర్మల్‌టౌన్: క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఎన్.సీ.సీ నిర్మల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో సెకండ్ లీగ్ క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో ఖానాపూర్ జట్టుతో తన్వీర్ టైగర్ జట్టు తలపడింది. ఈ టోర్నీలో జిల్లాకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. విజేతకు రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నిర్వాహకులు రిజ్వాన్, సయ్యద్, సందీప్, సత్తార్, అఖిల్, శంకర్, ముజాకీర్, మోహిన్ తదితరులున్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చేయండి

భైంసాటౌన్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్‌రావు పటేల్ పిలుపునిచ్చారు. ఈనెల 28న జరిగే కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర నాయకులు వస్తున్నారని.. నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. ఉదయం 6 గంటల నుంచి ప్రతి మండలకేంద్రంలో బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

సారంగపూర్: నాగపూర్‌లో జరిగే కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలు తరలిరావాలని జెడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నగేశ్‌రెడ్డి, నర్సయ్య, దశరథ్ రాజేశ్వర్, నారాయణరెడ్డి, నర్సాగౌడ్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

కనులపండువగా దత్త జయంతి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- తరలివచ్చిన వివిధ ప్రాంతాల భక్తులు


భైంసారూరల్: దేగాంలో పాల్గొన్న భక్తులు


కుంటాల: కల్లూరు బాబా ఆలయంలో డోలారోహణంలో పాల్గొన్న భక్తులు

భైంసారూరల్: మండలంలోని దేగాంలోని సాయిబాబా ఆలయం, వాలేగాం, వానల్‌పాడ్ గ్రామాల్లో ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయాల్లో మంగళవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. దేగాంలో నిర్వహించిన జాతరకు భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ శ్రీ దత్త వెంకట సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ దత్తాత్రేయస్వామి జననం, డోలారోహణం, ఉపనయనం, గోపాలకాల, భిక్షాటన, సాయంత్రం స్వామివారి పల్లకిసేవ, పాదుక దర్శనం, సతీ అనసూయ మాత, శ్రీదత్త వెంకటసాయి చిత్రపటాలతో శోభాయాత్ర చేపట్టారు. సుమారు 50 వేల మంది భక్తులు బాబాను దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం శ్రీ సుదర్శన మహాయాగం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ దత్తగడ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. లింబా(కె),లింబా(బి) గ్రామాల్లోనూ దత్త జయంతి నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భైంసారూరల్ సీఐ నైలునాయక్, ఎస్సైలు హన్మాండ్లు, షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుభీర్: మండలంలోని కుభీర్, దార్‌కుభీర్, బెల్గాం, పాంగ్ర గ్రామాల్లో దత్తాత్రేయస్వామి జయంతి నిర్వహించారు. భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కుభీర్‌లోని దత్త సాయి మందిరంలో భక్తులు భజనలు, మహాపూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామివారి పల్లకి సేవతో భారీ శోభాయాత్ర నిర్వహించారు.

నర్సాపూర్(జి): మండలంలోని తిమ్మాపూర్(జి)శివారులోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంగళవారం జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం క్రేన్ సాయంతో రాతి ధ్వజ స్తంభం ప్రతిష్ఠించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు గజమాలతో సన్మానించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

భైంసాటౌన్: పట్టణంలోని కిసాన్‌గల్లి బాగుబాయి గుట్టపై దత్త జయంతి వేడుకలు నిర్వహించారు. సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దత్తాత్రేయస్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

బెల్‌తరోడాలో పల్లకిసేవ

తానూరు: మండలంలోని బెల్‌తరోడా గ్రామంలోని ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయంలో నేడు జాతర నిర్వహించనున్నారు. మహారాష్ట్రలోని మహోర్ దత్తాత్రేయ స్వామి ఆలయంలో మాదిరి ఇక్కడ వారం రోజులుగా జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం దత్తాత్రేయస్వామి పల్లకి సేవ శోభాయాత్రను వీధుల్లో నిర్వహించారు. బుధవారం నిర్వహించే జాతరకు ఆయా గ్రామాల భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

ఖానాపూర్: మండలంలోని బాదన్‌కుర్తి పంచాయతీ పరిధిలోని చింతల్‌పేట్ గ్రామంలో మంగళవారం దత్త జయంతి నిర్వహించారు. అర్చకులు రాజశేఖరశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు, హారతి, ప్రత్యేక తీర్థప్రసాదం అందజేశారు. సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరై పూజలు చేశారు. గ్రామంలోని రైతువేదిక వద్ద వారిని సన్మానించారు. మాసుల లక్ష్మిరాజం, దొంతుల గంగరాజం, సాజిద్, నర్సయ్య, భూమశంకర్, రంజిత్ తదితరులున్నారు.


కుభీర్‌లో స్వామివారి శోభాయాత్రలో భక్తులు


ఖానాపూర్: చింతల్‌పేటలో పూజలు


భైంసాటౌన్: బాగుబాయి గుట్టపై వేడుకలు

నిర్మల్ ఎమ్మెల్యే పూజలు

సోన్: మండలంలోని న్యూవెల్మల్, జాఫ్రపూర్, లోకల్‌వెల్మల్ గ్రామాల్లో దత్త జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. న్యూవెల్మల్ సాయిబాబా ఆలయంలో అభిషేకం నిర్వహించగా నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సర్పంచ్ గంగామణి, ఆలయ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, వీడీసీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించి తీర్థప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, ముత్యంరెడ్డి, గంగన్న, మనోహర్‌రావు, ఎంపీటీసీ నాగయ్య, రాచకొండ సాగర్, దత్తాత్రి, సాగర్, హరీశ్‌రెడ్డి, గంగారెడ్డి, నర్సయ్య, సురేందర్ తదితరులు ఉన్నారు.


న్యూవెల్మల్‌లో మహేశ్వర్‌రెడ్డి పూజలు

'పోడు భూములివ్వాలి'

కడెం: మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలో ఉన్న గోండుగూడ వాసులకు కుటుంబానికి రెండెకరాల చొప్పున పోడుభూములు ఇవ్వాలని రాజ్‌గోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గోండుగూడలో పోడు భూములను పరిశీలించి మాట్లాడారు. రాంపూర్, మైసంపేట్ వాసులతోపాటు గోండుగూడలోని 20 కుటుంబాలకు భూమి కేటాయించి ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. ఆదివాసీ నాయకులు నాగేశ్, భీంరావు, పరశురాం తదితరులున్నారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలు

ఖానాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంతోపాటు తాపీమేస్త్రి సంఘ భవనాల్లో మంగళవారం వేర్వేరుగా సీపీఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ఆర్ ఉపాలి, కదుకుంట్ల రవి, నాయకులు నర్సింహులు, చిల్కూరి ఇస్తారి, కోమటిపెల్లి భీమయ్య, రాజలింగం, లక్ష్మణ్, తదితరులున్నారు.

క్షీరాభిషేకం

కడెం: ఇచ్చిన హామీలకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి పెంచడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్, శేఖర్, సాయి, రాజు, రాజేశ్వర్‌రెడ్డి, భూషణం, తిరుపతి తదితరులున్నారు.

ధైర్యసాహసాలు అలవర్చుకోవాలి

భైంసాటౌన్: బాలలు ధైర్య, సాహసాలను అలవర్చుకోవాలని బాలల సంక్షేమసంఘం జిల్లా సభ్యులు శ్రీలత అన్నారు. పట్టణంలోని వివేకానంద ఆవాసంలో మంగళవారం వీర్ బాల్‌దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగం వీక్షించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ అధికారి దేవి మురళి, సగ్గం రాజు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, ఆవాసం అధ్యక్షులు శైలేష్ మాశెట్టివార్, సిబ్బంది ఉన్నారు.

'ప్రజాపాలన' సన్నద్ధతపై సమీక్ష


కడెంలో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి


సోన్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఈవో శంకర్


కుభీర్‌లో మాట్లాడుతున్న అధికారి

కడెం: ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్డీవో, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణపై మంగళవారం కడెం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, ఏపీవో జయదేవ్ తదితరులున్నారు.

సోన్: మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావేదిక సన్నద్ధతపై వివిధ శాఖల అధికారులకు జెడ్పీ డిప్యూటీ సీఈవో శంకర్ అవగాహన కల్పించారు. ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ శివరాజ్, ఎంపీవో ఖలీల్ హైమద్, ఎస్సై సంతోషం రవీందర్, ఏవో వినోద్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో ప్రజాపాలన సన్నద్ధతపై ఎంపీడీవో సురేశ్‌బాబు అధికారులకు అవగాహన కల్పించారు.

తానూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో ప్రజాపాలనపై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్, ఎంపీవో మోహన్‌సింగ్, ఎస్సై సందీప్ తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సన్నద్ధతపై మండలాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ దేవిక, వైద్యాధికారి ప్రత్యూష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి, ఏపీఎం వాణిశ్రీ, ఏపీఓ ప్రమీల, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండల కేంద్రంలో 'ప్రజాపాలన'సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, ఏఓ రాజశేఖర్‌రెడ్డి, ఏపీవో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మామడ: మండలకేంద్రంలోని రైతువేదికలో ప్రజాపాలన కార్యక్రమం సన్నద్ధతపై ఎంపీడీవో రమేశ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎస్సై శ్రీకాంత్, ఏపీవో శివాజీ, ఐకేపీ ఏపీఎం అరుణ ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజాపాలన సన్నద్ధతపై మండల ప్రత్యేకాధికారి అంజిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో అల్లాడి వనజ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై రవీందర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ప్రజాపాలనపై అధికారులతో ఎంపీడీవో లింబాద్రి సమీక్ష నిర్వహించారు. ఏవో వికారొద్దీన్, ఏపీవో హరిలాల్, ఏపీఎం రమేశ్ తదితరులు ఉన్నారు. రోజుకు ఆరు పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎంపీడీవో తెలిపారు.

పెంబి: ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ప్రజాపాలనపై సూచనలు చేశారు. తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో రత్నాకర్‌రావు, ఏపీఎం గంగారెడ్డి, ఎస్సై రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సన్నద్ధతపై అధికారులతో మండల ప్రత్యేకాధికారి రమేశ్ సమీక్ష నిర్వహించారు. గ్రామసభలో దరఖాస్తు స్వీకరించేందుకు నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్ మోతీరాం, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, ఏపీవో జగన్నాథ్, ఏపీఎం మల్లేశ్ ఉన్నారు.

ఖానాపూర్: ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందితో ఎంపీడీవో మల్లేశ్ ప్రజాపాలనపై సమీక్ష నిర్వహించారు.

గ్రామాలవారీగా సభలు..

ఈనెల 28న మస్కాపూర్, సుర్జాపూర్, సత్తన్‌పల్లి, తర్లపాడ్, 29న బాదన్‌కుర్తి, బీర్నంది, గోసంపల్లె, పాత ఎల్లాపూర్, 30న ఎర్వచింతల్, కోలాంగూడ, దిలావార్‌పూర్, గోడలపంపు, జనవరి 2న రాజూ రా, చందునాయక్‌తండా, బావాపూర్(కే), సేవ్యానాయక్‌తండా, 3న సింగాపూర్, బావాపూర్(ఆర్), పాతతర్లపాడ్, ఇక్బాల్‌పూర్, 4న దాసునాయక్‌తండా, మేడంపల్లి, కొత్తపేట్, అడవిసారంగాపూర్ గ్రామాల్లో సభలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో సూచించారు. ఎంపీవో చంద్రశేఖర్, ఎస్సై లింబాద్రి, ఏవో రవి ఉన్నారు.

కుంటాల: ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలనపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, ఎంపీవో రహీం పాల్గొన్నారు.


కుంటాల మండలంలో..

మండలంలోని ఈనెల 28న అంబకంటితండా, వెంకూర్, విఠాపూర్, అంబుగామ, 29న అంబకంటి, మెదన్‌పూర్, అందాకూర్, పెంచికల్‌పాడ్, 30న డౌనెల్లి, జనవరి 2న ఓలా, సూర్యాపూర్, లింబా(కె), లింబా(బి), 3న కుంటాల, కల్లూర్ గ్రామాల్లో నిర్వహించే గ్రామసభలను వినియోగించుకోవాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ కోరారు.

భైంసాలో వార్డుల వారీగా ప్రజాపాలన వేదికలు

భైంసాటౌన్: ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు పట్టణంలోని వార్డుల వారీగా ప్రజాపాలన వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 28న 1,2 వార్డుల ప్రజలు ఫిల్టర్‌బెడ్ ఏరియాలో, 14,15 వార్డుల ప్రజలు పాత మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వేదికలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 29న 3, 5, 18 వార్డుల ప్రజలు సాదత్‌ఖాన్ ఫంక్షన్‌హాలులో, 30న 7వవార్డు ప్రజలు బుద్ధవిహార్‌లో తొమ్మిదో వార్డు ప్రజలు పులేనగర్ శిశుమందిర్‌లో ఏర్పాటు చేసిన వేదికలో, జనవరి 2న 24, 25, 26 వార్డుల ప్రజలు కోర్బగల్లి, మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో, జనవరి 3న 17, 21వ వార్డుల ప్రజలు ముస్లిం ఫంక్షన్‌హాలులో, 22వ వార్డు ప్రజలు బోయిగల్లి సంఘం కార్యాలయంలో, జనవరి 4న 10,11, 23వ వార్డు ప్రజలు భట్టిగల్లి మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో, జనవరి 5న 8వ వార్డు ప్రజలు నర్సింహ కల్యాణమండపంలో, 19, 20 వార్డుల ప్రజలు మదీనా ఫంక్షన్‌హాలులో, జనవరి 6న 12,13 వార్డుల ప్రజలు కమ్యూనిటీ హాల్‌లో, సిద్ధార్థనగర్‌లో, 16వ వార్డు ప్రజలు ఫిల్టర్‌బెడ్ ఏరియాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వేదికలో ఆరు గ్యారంటీల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాబాపూర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన


పూజలో పాల్గొన్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీ శివ పంచాయతన సహిత అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవంలో ఈనెల 28న విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు సర్పంచ్ కొమ్ము శ్రీవిద్య, ఆలయ కమిటీ చైర్మన్ గణేశ్ తెలిపారు. గ్రామానికే చెందిన సద్ది నర్సారెడ్డి-విమలరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు సద్ది మంజుల-రాజేందర్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి భూమి తోపాటు రూ.2.40 లక్షలతోపాటు ఇతరులు తమకు తోచినంత విరాళంగా అందించారు. మూడు రోజుల వేడుకలో భాగంగా మంగళవారం ఉదయం ఏడు గంటలకు మంగళవాయిద్య, వేదస్వస్తివచనములతో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచనం, రుత్విగరణం, పంచగవ్య ప్రాసన, యజ్ఞశాల ప్రవేశం, అఖండదీపారాధన, నవగ్రహ వాస్తు యోగిని, క్షేత్రపాల సహిత, చతురలింగాలతో భద్ర మండల దేవత స్థాపనము, అగ్నిప్రతిష్ఠ, మూల మంత్ర హవనం, జలాధివాసం, హారతి మంత్ర పుష్పములు, చతుర్వేద సేవలు నిర్వహించారు. బుధవారం, గురువారం ప్రత్యేక పూజాది కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు తరలిరావాలిన కోరారు.

గ్రామాల్లోని సమస్యలు పరిష్కరిస్తాం


భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావ్‌పటేల్

భైంసారూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో పంచాయతీ భవనం ప్రారంభించారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యేను ఎంపీపీ కల్పన, సర్పంచ్ రాజన్న, యువకులు శాలువాతో సత్కరించారు. భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు, గంగాధర్, గ్రామ ఉప సర్పంచ్ ఈశ్వర్, ముత్యంరెడ్డి, రాంకుమార్, గణేశ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పూజలు..

లోకేశ్వరం: మండలంలోని బామ్ని(కే) గ్రామంలోని సంతోషిమాత ఆలయ నాలుగో వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి ప్రహరీ, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబు, సర్పంచ్ దేవి సునీత, గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు జయసాగర్‌రావు, జీవన్ తదితరులున్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని బ్రాహ్మణగల్లి దాస్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే రామారావుపటేల్ మంగళవారం పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ బి.గంగాధర్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

రాములోరి అక్షింతల శోభాయాత్ర


నిర్మల్‌లో శోభాయాత్రలో భక్తులు


ముధోల్‌లో..

నిర్మల్‌ఖిల్లా: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనజాగరణ ఆధ్వర్యంలో శ్రీరామచంద్ర మూర్తి అయోధ్య అక్షింతల ఎదుర్కోలు స్వాగతోత్సవం మంగళవారం నిర్వహించారు. నిర్మల్‌లోని దత్తాత్రేయ నగర్ కాలనీలోని దత్తాత్రేయ మందిరం వద్ద శోభాయాత్రకు స్వాగతం పలికారు. మారెమ్మ మందిరం వద్ద శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయం నుంచి దత్తాత్రేయ మందిరం వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘ సంచాలక్ డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని పాక్‌పట్లలో మంగళవారం శ్రీ అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతల శోభాయాత్రను మంగళహారతుల నడుమ నిర్వహించారు. అనంతరం అక్షింతలను గ్రామంలోని అగ్గిమల్లన్న ఆలయంలో భద్రపరిచి వచ్చే నెల 22వరకు నిత్య పారాయణం చేయనున్నట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. జేకే నర్సయ్య, సుంకరి ముత్యం, గోపిగౌడ్, వెంకటస్వామి, రమేశ్, నాగరాజు తదితరులున్నారు.

ముధోల్: మండల కేంద్రంలో అయోధ్య అక్షింతల శోభాయాత్రను తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు పాల్గొన్నారు. ధర్మపురి సుదర్శన్, కోరి పోతన్న, తాటివార్ రమేశ్, దేవోజీ భూమేశ్, నవీన్, సోమేశ్‌పాటిల్, శ్రీనివాస్, పోతన్న, హిందు వాహిని సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయం నుంచి అక్షింతలను శోభాయాత్రగా తీసుకెళ్లి శ్రీ రామకృష్ణ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భద్రపరిచారు. జనవరి1న అక్షింతలను పంపిణీ చేస్తున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు నారాయణ, గజేందర్, గణపతి, ముత్యం, గజ్జారాం తెలిపారు.

అగ్గిమల్లన్న జాతర

సోన్: మండలం కేంద్రంలో మంగళవారం అగ్గిమల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చల్లకుండలతో బోనాలను తీసుకొచ్చి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అంజుకుమార్‌రెడ్డి, ముత్యంరెడ్డి, అమృత్, రాజేశ్వర్, శ్రీనివాస్, అన్వేష్, రంజిత్, గోపి తదితరులు ఉన్నారు.

సన్మానం

భైంసా: బాసర ఆలయ ఉద్యోగులు పదోన్నతి పొందగా మంగళవార ం వారిని ఆలయంలో శాలువాలతో సన్మానించారు. సీ నియర్ అసిస్టెంట్ సంజీవ్‌రావుకు సూపరింటెండెంట్‌గా, హరీశ్‌కు అర్చకునిగా పదోన్నతి లభించింది. ఆలయ ఏఈఓ సుదర్శన్‌గౌడ్ ఉన్నారు.